క్లుప్తంగా

ఇష్టంతో చదవాలి

కరకగూడెం: విద్యార్థులు ఇష్టంతో చదవాలని, అప్పుడే ఉన్నత స్థానాలకు చేరుకుంటారని బీజేపీ రాష్ట్ర నాయకుడు జాడి దేవేంద్ర వరప్రసాద్ అన్నారు. ఈ మేరకు ఆయన సోమవారం మండలంలోని జెడ్పీ పాఠశాల, చిరుమళ్ల ఆశ్రమ పాఠశాల, కేజీబీవీ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న సుమారు 135 మంది మంది విద్యార్థులకు, 9వ తరగతి చదువుతున్న 70 మంది విద్యార్థులకు ఉచితంగా పరీక్షలు రాసేందుకు ప్యాడ్లు, ఇతర సామగ్రిని అందించారు. అనంతరం మాట్లాడుతూ.. విద్యార్థులు లక్ష్యంతో ముందుకు సాగుతూ పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరుతీసుకొచ్చేల చదవాలని కోరారు. అలాగే పాఠశాల మొదటి స్థానంలో నిలిచిన వారికి రూ.2 వేలను, మండల టాపర్‌గా నిలిచేవారికి రూ.5 వేలను బహుమతిగా అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కరకగూడెం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంజుల, అనంతారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజా, ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జగన్, భట్టుపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంధ్య, కేజీబీవీ పాఠశాల ఏఓ శ్రీదేవి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మావుళ్లమ్మ అలంకరణలో అమ్మవారు

అశ్వారావుపేటరూరల్: మండల పరిధిలోని వినాయకపురం గ్రామంలో ఉన్న చిలకలగండీ ముత్యాలమ్మ తల్లి ఆలయం వద్ద జరుగుతున్న జాతర ఉత్సవాల సందర్భంగా సోమవారం భక్తులకు అమ్మవారు మావుళ్లమ్మ అలంకరణలో దర్శనం ఇచ్చారు. ముందుగా అమ్మవారికి కుంకుమార్చనలు, చండీ పారాయణ అర్చనలు, నివేదన, నీరాజన మంత్రపుష్పం, కుంకుమ పూజలు చేసి అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారు భక్తులకు దర్శనం ఇవ్వగా భక్తులు అమ్మవారిని దర్శించుకుని వివిధ రకాల పూజలు చేసి మొక్కులు చెల్లించారు. సాయంత్రం సమయంలో జాతర ఉత్సవాల సందర్భంగా ఆలయం వద్ద భక్త చింతామణి నాటకాన్ని ప్రదర్శించారు.

'డబుల్' ఇళ్లు ఇవ్వాలని ధర్నా

చంద్రుగొండ: మండలంలోని తిప్పనపల్లి గ్రామానికి చెందిన గిరిజనులు తమకు డబుల్ బెడ్రూం ఇళ్లు మంజూరు చేయాలని సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. తాము అర్హులైనప్పటికీ ఇళ్లు మంజూరు చేయలేదని, అనర్హులకు ఇళ్లు కేటాయించారని వారు ఆరోపించారు. కేటాయింపు జాబితాపై విచారణ జరిపించి, లబ్ధిదారుల ఎంపిక మళ్లీ జరిపించాలని డిమాండ్ చేశారు. ఆందోళన చేసిన వారిలో బాణోత్ అరుణ, తేజావత్ మహేశ్వరి, నునావత్ లక్ష్మి, ఉన్నారు. తహసీల్దార్ రవికుమార్ మాట్లాడుతూ నిబంధనల ప్రకారమే లబ్ధిదారులను ఎంపిక చేశామన్నారు.

టోర్నమెంట్ ప్రారంభం

అశ్వాపురం: మండల పరిధిలోని గొందిగూడెం గ్రామంలో పొంగులేటి శ్రీనన్న యూత్ ఆధ్వర్యంలో కొమరంభీం మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను సోమవారం పినపాక మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. యువత క్రీడల్లో రాణించాలని, నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని ఆశించారు. కార్యక్రమంలో ఎంపీపీ ముత్తినేని సుజాత, సర్పంచ్ పాయం భద్రమ్మ, ఎంపీటీసీ కొమరం చిట్టెమ్మ, మాజీ సర్పంచ్ పొడియం అనిల్, నాయకులు ఓరుగంటి రమేష్, సొలం శ్రీను, కొమరం గంరాజు, ఏనిక రామరాజు, ఎస్‌కే.బాబా, కొమరం సాయి, చిర్పోడి లక్ష్మి, క్రీడాకారులు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

యాత్రకు తరలిరావాలి

అన్నపురెడ్డిపల్లి: సీపీఎం ఆధ్వర్యంలో కొత్తగూడెం లో మంగళవారం చేపట్టనున్న జనచైతన్య యాత్రకు భారీగా ప్రజలు తరలి రావాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు కొండపల్లి శ్రీధర్ పిలుపునిచ్చారు. సోమవారం మండలం పరిధిలోని జానకీపురం గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని, మాట్లాడారు. అనంతరం జనచైతన్య యాత్ర వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి జంగిలి వెంకటరత్నం,కోటయ్య, కృష్ణ, శ్రీను, జమలయ్య, నాగేంద్ర తదతరులు పాల్గొన్నారు.

చంద్రుగొండ: జనచైతన్యయాత్రను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా నాయకులు కొండపల్లి శ్రీధర్ పిలుపునిచ్చారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 21 పాల్వంచ, కొత్తగూడెం, జూలూరుపాడులో యాత్రను పురస్కరించుకుని సభలు ఏర్పాటు చేశామన్నారు. ఆయన వెంట మండల నాయకులు ఐలూరి రామిరెడ్డి, పెద్దిని వేణు, విప్పర్ల వెంకటేశ్వర్లు, ఆర్ వెంకటాచారి ఉన్నారు.

మాజీ మంత్రి పూజలు

అశ్వారావుపేటరూరల్: మండల పరిధిలోని వినాయకపురం వద్ద ఉన్న చిలకలగండి ముత్యాలమ్మ తల్లి ఆలయంలో సోమవారం మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మామిళ్లవారిగూడెం గ్రామంలో మాజీ ఎంపీపీ శింగాలదేవి జానకి భర్త సత్యనారాయణను పరామర్శించారు. ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్మూర్తి, దమ్మపేట జెడ్పీటీసీ వెంకటేశ్వరరావు తదితరులున్నారు.

సంతల్లో సమస్యల చింత

- వసతుల కల్పనలో పంచాయతీలు విఫలం
- ఎండైనా, వానైనా రోడ్డు మీదే వ్యాపారాలు
- పగలు తాగునీరుండదు.. రాత్రి లైట్లుండవు..
- మరుగుదొడ్లు లేక మహిళల అగచాట్లు
- బిల్లుల వసూళ్లలో మాత్రం తగ్గేదె లే..



సారపాకలో రోడ్డుకు ఇరువైపులా నిర్వహిస్తున్న వారపు సంత

బూర్గంపాడు: వారపు సంతల నిర్వహణతో గ్రామ పంచాయతీలకు లక్షల్లో ఆదాయం సమకూరుతుంది. ప్రతి ఏటా గ్రామపంచాయతీలు సంత వేలం పాట నిర్వహించి ఎక్కువ డబ్బు చెల్లించిన వారికి సంత నిర్వహణ బాధ్యతలను అప్పగిస్తుంటాయి. సంత వేలం దక్కించుకున్న కాంట్రాక్టర్‌లు ప్రతి వారం వ్యాపారుల నుంచి ముక్కుపిండి డబ్బులు వసూళు చేస్తారు. అయితే సంత నిర్వహణకు అనువైన స్థలం మాత్రం కేటాయించారు. రోడ్ల వెంబడి సంత నిర్వహించుకోవాల్సిన పరిస్థితి. వాహనాల రాకపోకలతో సంతల నిర్వహణకు ఇబ్బందికరంగా మారుతుంది. రోడ్లవెంబడి నిర్వహణతో ప్రమాదాలు చోటుచేసుకున్న సందర్భాలు కూడా ఉన్నాయి. ఎండైనా, వానైనా, చలైనా చిరువ్యాపారులు తాము తెచ్చుకున్న టార్పాలిన్లు, పరదాల కిందనే వ్యాపారాలు చేసుకోవాలి. సంతల నిర్వహణతో లక్షల రూపాయల ఆదాయం పొందుతున్న గ్రామ పంచాయతీలు మాత్రం సంతలకు స్థలాలను కేటాయించటంపై దృష్టి పెట్టడం లేదు. చిరువ్యాపారులు ఎండకు, వానకు తట్టుకునేందుకు కనీస వసతులు కూడా కల్పించటం లేదు. ఇక ఉదయం నుంచి రాత్రి వరకు వ్యాపారులు చేసుకునే మహిళలు, పురుషులకు తాగేందుకు కనీసం నీటి వసతులు కూడా లేవు. ముఖ్యంగా మరుగుదొడ్లు లేకపోవటంతో సంతలకు వచ్చే మహిళా వ్యాపారులు నానా అవస్థలు పడుతున్నారు. రాత్రి 9గంటల వరకు సంతల నిర్వహణ ఉంటుంది. అయితే సరైన లైట్లు ఏర్పాటు చేయకపోవటంతో వ్యాపారులే సొంతంగా చార్జింగ్ లైట్లను తెచ్చుకుంటున్నారు. సంతల నుంచి వచ్చే ఆదాయంపైన ఉన్న దృష్టి వసతుల కల్పనలో మాత్రం కనీసం ఉండటం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

బూర్గంపాడు మండల పరిధిలో బూర్గంపాడు, సారపాక, నాగినేనిప్రోలు, మోరంపల్లిబంజర గ్రామాల్లో వారపు సంతలు నిర్వహిస్తున్నారు. మోరంపల్లిబంజరలో కూరగాయలు, పండ్లు, నిత్యావసరాలతో పాటుగా పశువులు, మేకలు, గొర్రెల విక్రయాలు జరుగుతాయి. మోరంపల్లిబంజర సంతకు ప్రత్యేకంగా ఎకరం స్థలం, షెడ్లు ఉన్నాయి. అయితే అక్కడ కూడా మరుగుదొడ్లు, తాగునీటి వసతులు సరిగా లేవని వ్యాపారులు వాపోతున్నారు. ఈ సంత నిర్వహణతో ఏడాదికి సుమారు రూ.30 లక్షల ఆదాయం వరకు గ్రామపంచాయతీకి వస్తుంది. పారిశ్రామిక ప్రాంతమైన సారపాకలో ప్రతి ఆదివారం సంత నిర్వహిస్తున్నారు. ఈ సంతను ప్రస్తుతం గాంధీనగర్‌కు వెళ్లే రహదారిలో నిర్వహిస్తున్నారు. కొన్ని దుకాణాలను జాతీయ రహదారి పక్కన నిర్వహిస్తున్నారు. ప్రతివారం వందలాదిమంది ఇక్కడ కూరగాయలు, పండ్లు, నిత్యావసరాలను కొనుగోలు చేస్తారు. ఈ సంతలో కనీసం 300మంది వ్యాపారులు దుకాణాలను నిర్వహిస్తారు. ఒక్కో దుకాణదారు నుంచి రూ.100 నుంచి రూ.250 వరకు బిల్లులు వసూళ్ల చేస్తారు. వర్షం వస్తే బురదలోనే వ్యాపారాలు చేసుకోవాలి. అదేవిధంగా ఎండాకాలం మండుటెండలోనే వ్యాపారాలు చేసుకోవాలి. వాహనాల రాకపోకలతో రోడ్డు పక్కన దుకాణాదారులకు ఇబ్బందులు తప్పటం లేదు. అదే విధంగా మండల కేంద్రం బూర్గంపాడులో ప్రతి బుధవారం నిర్వహించే సంతలో కూడా ఎలాంటి వసతులూ లేవు. రోడ్డుపక్కన సంత నిర్వహణతో వాహనదారులు, వ్యాపారులకు ఇబ్బందులు తప్పటం లేదు. ఇప్పటికైనా గ్రామపంచాయతీ అధికారులు కనీస వసతులు కల్పించాలని కోరుతున్నారు.

ఇబ్బందులు తప్పడం లేదు



సారపాక సంతలో వ్యాపారం చేయడం ఇబ్బందికరంగానే ఉంది. షాపుకు రూ.250 వసూలు చేస్తున్నారు. మంచినీళ్లు ఉండవు, మరుగుదొడ్లు ఉండవు. వాన వస్తే అంతా బురదమయంగా మారుతోంది. రోడ్డుకు ఇరువైపులా సంత నిర్వహించటంతో వాహనాదారులకు, వ్యాపారులకు ఇబ్బందిగానే ఉంటుంది. కనీస వసతులు కల్పిస్తే బావుంటుంది.

– రాజేష్, పండ్ల వ్యాపారి

వసతులు మెరుగుపరచాలి



సారపాక సంతలో కనీస వసతులు లేకపోవటంతో వ్యాపారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సంతను రోడ్డు పక్కన నిర్వహించటంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తప్పడం లేదు. ఒక్కోసారి ప్రమాదాలు కూడా చోటుచేసుకుంటున్నాయి. ఇప్పటికైనా సంత నిర్వహణకు ప్రత్యేక స్థలం కేటాయించి వసతులు కల్పించాలి.

– బసంతీదేవి, మాజీ వైస్ ఎంపీపీ

సెంట్రల్ లైటింగ్‌కు గ్రీన్‌సిగ్నల్

ములకలపల్లి: ములకలపల్లితోపాటు దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి మండలకేంద్రాల్లో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ వర్గాలు తెలిపారు. ములకలపల్లికి 5.75 కోట్లు, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లికి ఐదేసీ కోట్లు చొప్పన వ్యయ ప్రతిపాదన నివేదికను స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరరావు, ఎమ్మెల్సీ తాతా మధుతో కలసి సోమవారం జిల్లా కలెక్టర్‌కు అందజేశారు. దీంతో అనుదీప్ సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు అనుమతిచ్చారు.

అన్నపురెడ్డిపల్లి: మండల కేంద్రానికి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు కోసం స్థానిక ఎమ్మెల్యే మెచ్చానాగేశ్వరరావు కృషితో రూ.5 కోట్లు మంజూరైన సందర్భంగా బీఆర్‌ఎస్ నాయకులు సోమవారం మండల కేంద్రంలో సంబరాలు జరుపుకున్నారు. మండల ప్రధాన సెంటర్‌లో బాణాసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు కృషితో మండలంలో అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో నాయకులు హరి, శివ, బాషా, నరసింహారావు, శ్రీను , నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



ములకలపల్లి: కలెక్టర్ కార్యాలయంలో ఎమ్మెల్సీ తాతా మధుతో ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు

సంక్షేమ పథకాల్లో అగ్రస్థానం

చంద్రుగొండ: సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రగామిగా నిలిచిందని ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. మండల కేంద్రం చంద్రుగొండలోని రైతువేదికలో కల్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులను లబ్ధిదారులకు సోమవారం ఆయన పంపిణీ చేశారు. మొత్తం 42 మందికి చెక్కులు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. తహసీల్దార్ రవికుమార్, ఎంపీడీఓ అన్నపూర్ణ, ఎంపీపీ బాణోత్ పార్వతి, ఎంపీటీసీలు దార వెంకటేశ్వరరావు, లంకా విజయలక్ష్మి, ఎస్డీ రసూల్, ఉప్పతల ఏడుకొండలు, నల్లమోతు వెంకటనారాయణ, సూరా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు..

బూర్గంపాడు: అనారోగ్యంతో ఆస్పత్రులు చేరి శస్త్రచికిత్సలు చేయించుకున్నవారికి, వైద్యసేవలు పొందినవారికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి చెక్కులను పంపిణీ చేశారు. సోమవారం మండల పరిధిలోని ఉప్పుసాక, నకిరిపేట, కొమ్ముగూడెం...
పరిధిలోని ఉప్పుసాక, నకిరిపేట, కొమ్మనకిరిపేట, బూర్గంపాడు, మోరంపల్లిబంజర, సోంపల్లి, నాగినేనిప్రోలు గ్రామాలకు చెందిన పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను జెడ్పీటీసీ సభ్యురాలు కామిరెడ్డి శ్రీలత అందజేశారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి, జక్కం సుబ్రహ్మణ్యం, భూపెల్లి నర్సింహారావు, గొనెల నాని,మేడం లక్ష్మీనారాయణరెడ్డి, భూక్యా శ్రావణి, వై ఝాన్సీలక్ష్మి, మొండెద్దుల వెంకటేశ్వరరెడ్డి, మేడగం శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అశ్వాపురం: మండల పరిధిలోని పలువురికి సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ ఆధ్వర్యంలో అందజేశారు. రామచంద్రాపురం, మల్లెలమడుగు గ్రామాలకు చెందిన లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అందజేశారు. వైస్ ఎంపీపీ వీరభద్రం, బీఆర్‌ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి, యువజన విభాగం మండల అధ్యక్షుడు గద్దల రామకృష్ణ, మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి, సీనియర్ నాయకులు సూదిరెడ్డి గోపాలకృష్ణారెడ్డి, చిలకా వెంకటరామయ్య, మోగిళ్ల వీరారెడ్డి, సర్పంచ్‌లు కోడి కృష్ణవేణి, కాకా అశోక్, ఉపసర్పంచ్‌లు మేడవరపు సుధీర్, చావా వీరరాఘవులు తదితరులు పాల్గొన్నారు.

గుండాల: వివిధ కారణాలతో అనారోగ్యంతో వైద్యం పొందిన బాధితులకు సోమవారం ఆళ్లపల్లి జెడ్పీటీసీ కొమరం హన్మంతు ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పాయం నర్సింహారావు, ఎస్సీసెల్ అధ్యక్షుడు వేమూరి రాంబాబు, మండల ఉపాధ్యక్షుడు కొమరం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



బూర్గంపాడు: సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందిస్తున్న జెడ్పీటీసీ శ్రీలత తదితరులు

మేమే నిజమైన కాంగ్రెస్‌వాదులం..



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు

ములకలపల్లి: కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా, లేకున్నా అహర్నిశలూ పార్టీ అభివృద్ధి కోసం శ్రమిస్తున్న తామే నిజమైన కాంగ్రెస్‌వాదులమని, నేటికీ తామే మండల అధ్యక్షులమని, అశ్వారావుపేట నియోజకవర్గ సీనియర్ నాయకులు అన్నారు. మండలకేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు పొదెం వీరయ్య బీఆర్‌ఎస్ పార్టీ కోవర్టులా పనిచేస్తూ, జిల్లాలో కాంగ్రెస్‌ను భ్రష్టుపట్టిస్తున్నారని ఆరోపించారు. రేగా కాంతారావుకు తొత్తుగా వ్యవహరిస్తూ, కాంగ్రెస్‌ను అంతమొందించడమే లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఇటీవల ములకలపల్లి వచ్చిన డీసీసీ ప్రెసిడెంట్ తాము మండల పార్టీ అధ్యక్షులంకాదని, నూతన కమిటీలు వేశామని ప్రకటించడం హాస్యాస్పదమన్నారు. ఎన్నికల పరిశీలకులు లేకుండా, ప్రజాభీష్టంతో పనిలేకుండా ఇష్టారీతిన రాసి పంపిన కమిటీలు ఎలా చెల్లుబాటు అవుతాయని ప్రశ్నించారు. అశ్వారావుపేట నియోజకవర్గంలో దుస్థితిపై అధిష్టానానికి పిర్యాదు చేయనున్నట్లు వారు తెలిపారు. సమావేశంలో నియోజకవర్గ నాయకులు పేటేటి నర్సింహారావు, మొగళ్లపు చెన్నకేశవులు, బాణోతు భీముడు, కోరంపల్లి చెన్నారావు, మరియమ్మ, సున్నం రాజేశ్వరరావు, జుబ్బూరి గోపాలరావు, జల్లిపల్లి దేవరాజు, రాజేశ్, కొప్పుల రాంబాబు, పాలకుర్తి రవి, బుగ్గారపు సత్యనారాయణ, జహీర్, కోంద్రు భాస్కర్, నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

23న డిగ్రీ విద్యార్థుల సమ్మేళనం

భద్రాచలంటౌన్: బెంగుళూరుకు చెందిన నాక్ పీర్ టీం ఆధ్వర్యంలో ఈ నెల 23న నిర్వహిస్తున్నామని, కార్యక్రమానికి పూర్వ విద్యార్థులు తప్పని హాజరు కావాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు వేముల కామేశ్వరరావు సోమవారం ఓ ప్రకటనలో కోరారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 1980 నుంచి 2022 వరకు డిగ్రీ చదివిన విద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరై కళాశాల అభివృద్ధి, సౌకర్యాలు, కళాశాల గ్రేడ్ కేటాయింపుపై తమ అభిప్రాయాలను నాక్ పీర్ టీంతో తెలియజేయాలని కోరారు.

వడగండ్ల వాన..

ములకలపల్లి: వడగండ్ల వానకు ములకలపల్లి అతలాకుతలమైంది. ఆదివారం అర్ధరాత్రి కురిసిన వానకు మామిడి, జీడిమామిడి తోటలు దెబ్బతిన్నాయి. జీడిమామిడి పూతతోపాడు పిందెలు రాలిపోయాయి. మామిడి కాయలు నేలరాలాయి. వందలాది ఎకరాల్లో పంటనష్టం వాటిల్లింది.

నూతన కమిటీ ఎన్నిక

భద్రాచలంటౌన్: పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం నూతన జిల్లా కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. భద్రాచలం పట్టణంలో జరిగిన ఈ కార్యక్రమంలో నూతన కమిటీ జిల్లా అధ్యక్షురాలుగా పాండవుల సీతామహాలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా రేగలగడ్డ ముత్తయ్య, ఉపాధ్యక్షుడిగా డి.రాకేష్, రమేష్, కార్యదర్శిగా తోటమళ్ల మధుసూధన్‌రావు, కోశాధికారిగా పసుపులేటి వెంకట ముత్యాలుతో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ.. ఉద్యోగుల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

ఎమ్మెల్యేకు సత్కారం

దమ్మపేట: ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావును సెర్ప్ ఉద్యోగులు ఘనంగా సత్కరించారు. సోమవారం తాటిసుబ్బన్నగూడెంలోని స్వగృహంలో ఎమ్మెల్యేను కలిసి తమకు పేస్కేల్ వర్తింపజేస్తూ సీఎం కేసీఆర్ జీఓ విడుదల చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే మెచ్చాకు పుష్పగుచ్ఛం అందజేసి, దుశ్శాలువ కప్పి కృతజ్ఞతలు తెలియజేశారు. ఏపీఎం నాగేశ్వరరావు, సీసీలు గారపాటి సత్యనారాయణ, శ్రీనివాస్, చింతయ్య, వెంకటేశ్వరరావు, చిట్టి తదితరులు ఉన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

అన్నపురెడ్డిపల్లి: మండల కేంద్రంలోని సెర్ప్ కార్యాలయంలో సోమవారం సీఎం కేసీఆర్ చిత్రపటానికి సిబ్బంది క్షీరాభిషేకం చేశారు. సెర్ప్ ఉద్యోగులకు పేస్కేల్ వర్తింపజేస్తూ జీఓ నం.11ను విడుదల చేయడంపై సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీఎం రాంభద్రయ్య, సీసీలు శ్రావణి, నిర్మల, జ్యోతి, వీఓఏలు తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాలి

బూర్గంపాడు: అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ నాయకుడు డి.పున్నంచంద్ డిమాండ్ చేశారు. అకాల వర్షాలతో దెబ్బతిన్న బొప్పాయి, మొక్కజొన్న తోటలను సోమవారం ఎన్డీ బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లక్ష్మీపురంలో యారం లక్ష్మీరెడ్డి, సింగం కోటిరెడ్డి అనే రైతులకు చెందిన బొప్పాయి తోటలు అకాలవర్షంతో నేలమట్టమైందన్నారు. దీంతో ఆ రైతుకు రూ.30 లక్షల నష్టం వాటిల్లిందన్నారు. అకాల వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోయిన ప్రభుత్వపరంగా రైతులను ఆదుకుంటామని ఒక ప్రకటన కూడా రాకపోవటం దారుణమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదిలక్ష్మి, ఎన్డీ నాయకులు కొండలరావు తదితరులున్నారు.

అశ్వాపురం: నపాక నియోజకవర్గంలో అకాల వర్షాలకు నష్టపోయిన రైతాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని పినపాక మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో గొందిగూడెం రహదారి వెంబడి అకాల వర్షాలకు దెబ్బతిన్న టమాట తోటను సోమవారం మాజీ ఎమ్మెల్యే పరిశీలించారు. రైతులతో మాట్లాడి పెట్టుబడి, నష్టం వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అకాల వర్షాలకు రైతులు తీవ్రంగా నష్టపోయారని, ప్రభుత్వం సర్వే చేయించి నష్టపరిహారం అందించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ ముత్తినేని సుజాత, ఎంపీటీసీ కొమరం చిట్టెమ్మ, ప్రజాప్రతినిధులు, నాయకులు ఓరుగంటి రమేష్, పొడియం అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ములకలపల్లి: అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు ఆదుకోవాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా నాయకులు ఎంపీటీసీ మడకం విజయ, రాచన్నగూడెం సర్పంచ్ కొర్సా గణపతి డిమాండ్ చేశారు. రాచన్నపేట, రాచన్నగూడెం, మోటుగూడెం, పాతజిన్నెలగూడెం, కొత్తజిన్నెలగూడెం గ్రామాల్లో దెబ్బతిన్న మామిడి, జీడితోటను సోమవారం క్షేత్రస్థాయిలో పర్యటించి, పరిశీలించారు. ఎకరాలకు లక్ష రూపాయల పంట నష్ట పరిహారం చెల్లించాలని అన్నారు.

పేపర్ లీకేజీపై నిరసనలు

టీఎస్‌పీఎస్సీ పరీక్ష పేపర్ల లీకేజీపై విపక్షాలు భగ్గుమంటున్నాయి. ఈ మేరకు కాంగ్రెస్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి లీకేజీ బాధ్యత ప్రభుత్వానిదేనని తేల్చిచెప్పారు. ఈ వ్యవహారం ప్రభుత్వ పెద్దల హస్తం ఉందని అనుమానం వ్యక్తం చేశారు. మరోవైపు ఈ వ్యవహారంపై సీబీఐ విచారణ చేపట్టాలంటూ బీఎస్పీ నాయకులు డిమాండ్ చేశారు. పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాటాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలోని 30 లక్షల నిరుద్యోగులకు కేసీఆర్ కుటుంబం సమాధానం చెప్పాలన్నారు. లీకులపై ప్రభుత్వ తీరుకు నిరసన బీజేపీ ఆధ్వర్యంలో నిరసన దీక్షలు చేపట్టారు. పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కార్యక్రమం నిర్వహించగా.. లీకుల స్కాంలో బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పార్టీ పెద్దలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. – సాక్షి నెట్‌వర్క్



అన్నపురెడ్డిపల్లి: మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు



మణుగూరురూరల్: బీజేపీ నిరసన దీక్ష..

సద్వినియోగం చేసుకోవాలి

గుండాల: ఏడాదికి రెండు పంటలు పండే విధంగా కరెంటు, బోరు సదుపాయాన్ని కల్పిస్తున్న గిరివికాస్ పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆళ్లపల్లి ఎంపీపీ కొంద్రు మంజు భార్గవి అన్నారు. ఆళ్లపల్లి మండలంలోని సందిబంధం గ్రామంలోని రైతులకు గిరివికాస్ పథకంపై సోమవారం అవగాహన కల్పించారు. పథకంలో భాగంగా ప్రభుత్వం నుంచి కరెంటు లైను, బోరు ఏర్పాటుకు రూ.5లక్షలు మంజూరు అవుతున్నాయని తెలిపారు.

న్యూట్రీషన్ కిట్ల పంపిణీ

కరకగూడెం: ఆయుష్ విభాగం ఆర్‌డీడీ ఆదేశానుసారం స్థానిక అయుర్వేద వైద్యాధికారి కుమారస్వామి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో సోమవారం 10వ తరగతి విద్యార్థినులకు న్యూట్రీషన్ కిట్లను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థినుల్లో జ్ఞాపకశక్తి, మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు ఈ కిట్లు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రేగా కాళిక, ఎంఎస్ఓ శ్రీనివాసరావు, వైద్య సిబ్బంది నగేష్, పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

చర్యలు తప్పవు..



స్కానింగ్ సెంటర్‌లో తనిఖీ నిర్వహిస్తున్న వైద్య బృందం

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణంలోని స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులు నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని డిప్యూటీ డీఈఎంఓ యండి.ఫైజ్ మొయిద్దీన్ అన్నారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి ఆదేశాల మేరకు సోమవారం పట్టణంలోని స్కానింగ్ సెంటర్లలో తనిఖీ నిర్వహించి, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్కానింగ్ సెంటర్ నిర్వాహకులు ప్రతి నెలా గర్భిణీ వివరాలు నమోదు చేసి ఆన్‌లైన్ చేయాలని తెలిపారు. గర్భస్థలింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే చట్ట పరమైన చర్యలు తప్పవన్నారు. అనుమతులు లేకుండా స్కానింగ్ పరికరాలు ఏర్పాటు చేసుకున్నా, వేరొక చోటుకు తరలించిన చర్యలుంటాయన్నారు. మథర్ అండ్ చైల్డ్ హెల్త్ జిల్లా అధికారి డాక్టర్ చైతన్య, హెల్త్ ఎడ్యుకేటర్ టి.విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

పశువులకు పంచనామా

గుండాల: పిడుగుపాటుకు గురై మృతిచెందిన పశువులకు సోమవారం ఆళ్లపల్లి ఎంపీపీ కొంద్రు మంజు భార్గవి, ఆర్‌ఐ బుల్లి బాబు ఆధ్వర్యంలో పంచనామా నిర్వహించారు. శనివారం రాత్రి కురిసిన భారీ వర్షం, పిడుగులు పడడంతో ఆళ్లపల్లి మండలంలోని మూడు గ్రామాల్లో 13 పశువులు మృత్యువాత పడిన సంఘటన విధితమే. కాగా సందిబంధం, సింగారం, అడవి రామారం గ్రామాల్లో మృతి చెందిన పశువులకు పంచనామా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మంగళవారం వెటర్నరీ సిబ్బంది పంచనామా ప్రకారం చనిపోయిన పశువుల నష్టపరిహారం అంచనా వేస్తారని తెలిపారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నుంచి నష్టపరిహారం వచ్చేవిధంగా కృషి చేస్తామని అన్నారు.

అమ్మవారి చీరల వేలం

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణంలో బస్టాండ్ ఇన్ గేట్ వద్ద ఉన్న కనకదుర్గమ్మ అమ్మవారికి భక్తులు సమర్పించిన చీరల బహిరంగ వేలం ఈ నెల 24న నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న భక్తులు ఉదయం 9 గంటలకు అమ్మవారి ఆలయ ఆవరణలో నిర్వహించే వేలంలో పాల్గొనాలని తెలిపారు.

'కంటి వెలుగు' శిబిరం ప్రారంభం

అశ్వారావుపేటరూరల్: మండల పరిధిలోని ఊట్లపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ఆవరణలో సోమవారం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో కంటి వెలుగు శిబిరాన్ని నిర్వహించారు. శిబిరాన్ని సర్పంచ్ సాధు జోత్స్నబాయి చేతుల మీదుగా ప్రారంభించగా, వైద్యులు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. వైద్యాధికారి రాందాస్, సిబ్బంది గోపాల్, రుక్సానా, మానస, సుధారాణి, వార్డు సభ్యులు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

గుండాల: కంటివెలుగును ఆళ్లపల్లి మండలంలోని నడిమిగూడెం గ్రామంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆళ్లపల్లి జెడ్పీటీసీ కొమరం హన్మంతులు మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ నర్సింహారావు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పాయం నర్సింహారావు, వేమూరి రాంబాబు పాల్గొన్నారు.

దుమ్ముగూడెం: సోమవారం మండలంలోని కాశీనగరం గ్రామపంచాయతీలో కంటివెలుగు ప్రోగ్రాంను జెడ్పీటీసీ తెల్లం సీతమ్మ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. సర్పంచ్ పూనెం కనకదుర్గ, పంచాయతీ కార్యదర్శి స్రవంతి, పర్ణశాల వైద్య సిబ్బంది నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

మణుగూరురూరల్: సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని కూనవరం గ్రామపంచాయతీ సర్పంచ్ ఏనిక ప్రసాద్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ జి.కోటేశ్వరరావు, ఎం.సమ్మక్క, వార్డ్ సభ్యులు శ్వేతన్, సమ్మయ్య, సూరయ్య, పీవీకాలనీ ఏరియా ఆస్పత్రి డాక్టర్ డీవీఎస్ దినేష్ కుమార్, కంటి డాక్టర్ దివ్య, ఆపరేటర్ సీమా, ఏఎస్ఎంలు లక్ష్మి, పగిడమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు



దుమ్ముగూడెం: కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ సీతమ్మ